నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

జోగులాంబ గద్వాల

మంగళవారం 14 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 14, 2023 | JOGULAMBA GADWALA | పేజీలు : 12 PAGES



పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో

## మొదట పరిగి నియోజకవర్గానికే సాగునీరు



రోడ్‌షోలో మాట్లాడుతున్న కేటీఆర్

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి సంవత్సరంలో జిల్లాకు కృష్ణాజలాలను అందిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి మద్దతుగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన కులకచర్ల లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్య పెడుతున్నదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలేనని, ఎప్పుడూ కుర్చీకోసం కుమ్ములాటలే తప్పా ఆ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. రేవంత్‌ను ఇప్పుడంతా రేటెంత రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. మొన్న ఓటుకు నోటు, నిన్న సీటుకు రేటు.. రేపు అధికారమిస్తే ప్లాట్లుగా చేసి రాష్ట్రాన్ని అమ్మేయ్యడన్న గ్యారెంటీ ఏమున్నదని ప్రశ్నించారు. అందువల్ల ఆలోచించి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ముదిరాజ్‌లు త్వరలో శుభవార్త వింటారన్నారు. మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని కోరారు.

- పరిగి, నవంబర్ 13

సంవత్సరంలో

# కృష్ణా జలాలు

- 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ చేసింది శూన్యం
- అధికారంలోకి రాగానే మరో 4 కొత్త పథకాలు
- ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి
- కులకచర్ల రోడ్‌షోలో ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

12



ఇటీవల శాంతినగర్‌లో బీఆర్ఎస్ నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ చల్లా

- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్
- విజయుడి విజయమే పరమావధిగా..
- గల్లీ నుంచి జిల్లా వరకు అందరి మద్దతు

ఎన్నికల వేడిలో..

# చల్లా గాలి

IV

అసెంబ్లీ ఎన్నికల వేడి ఓ వైపు పెరుగుతుండగా.. అలంపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ 'చల్లా' గాలి వీస్తున్నది. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రచారంలో దూసుకెళ్తుండగా.. విజయుడి విజయమే లక్ష్యంగా పార్టీశ్రేణులు ఏకమయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపునకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గల్లీ లీడర్ మొదలు జిల్లాస్థాయి వరకు అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చారు. దీంతో వారంతా కారు విజయం కోసం ప్రచారం చేపట్టారు. అమలైన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చెబుతూ మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తున్నారు. కారును గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.

- అలంపూర్, నవంబర్ 13

వివరాలు 9లో..

కాంగ్రెస్ మాట

# అబద్ధాల మూట



ధర్మవరంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి విజయుడు

వివరాలు 9లో..

- మూడేండ్లలో ఆర్డీఎస్, నెట్టెంపాడ్‌ను పూర్తిచేస్తాం
- సకల జనులకు సంక్షేమాన్ని అందిస్తున్న సర్కారు
- వాల్మీకుల ఎస్టీ బిల్లు ఆపింది కేంద్ర ప్రభుత్వమే..
- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
- మీ బిడ్డలా ఆదరించండి : అలంపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు

## బీఆర్ఎస్‌కు అండగా ఉండాలి

- ప్రజల మధ్య ఉండే నేతనే ఎన్నుకోవాలి
- గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నేతలు



ఎమ్మెల్యే బండ్ల సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ఇతర పార్టీల నాయకులు

## సజావుగా స్క్రూట్నీ

9 లో..

- గద్వాలలో ఐదు, అలంపూర్‌లో ఏడు నామినేషన్ల తిరస్కరణ
- ఆర్వోలు అపూర్వ చౌహాన్, చంద్రకళ సమక్షంలో పకడ్బందీగా..

## సమర్థవంతంగా పనిచేయాలి

- జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకులు వసంత్‌కుమార్
- జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద పటిష్ట నిఘా
- రెండు నియోజకవర్గాలకు ఈవీఎంలు తరలించాం : కలెక్టర్ క్రాంతి

వివరాలు 9లో..

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమలేశుడి సేవకు వేళైంది. రాష్ట్రంలోనే పేరొందిన కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 29వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. 18న స్వామి అలంకారోత్సవం, 19న ఉద్దాలోత్సవం ప్రధాన ఘట్టాలు కాగా.. మరో నెలరోజుల పాటు జాతర కొనసాగనున్నది. ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద తిరునాళ్లకు భక్తులు లక్షలాదిగా తరలిరానుండగా.. ఆలయ కమిటీ, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే ఆల, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నలుమూలల నుంచి బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

- మూసాపేట(చిన్నచింతకుంట), నవంబర్ 13

తిరుమలేశుడి సేవకు

# వేళాయే..

- నేటి నుంచి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- విద్యుద్దీప కాంతుల్లో ఆలయం ముస్తాబు

8

